క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



రాయపర్తి : మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త నాయిని వెంకటనారాయణ, గౌడ సంఘం అధ్యక్షుడు సదయ్య, కక్కెర్ల చంద్రయ్య, సంతోశ్, నాయిని అంజయ్య, కూరపాటి ముత్తయ్య, గంగారపు మహేందర్ తదితరులు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝూన్సీరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ఎనగందుల మురళి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కనుకుంట్ల అశోక్, నాయకులు సంతోశ్, పిన్నింటి సోమయ్య, పున్నం బ్రహ్మం, కనుకుంట్ల సంతోశ్, భరత్, అశోక్, సాయిలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఓపెన్' పరీక్షలకు నమోదు చేసుకోండి



నర్సంపేట : మే 26 నుంచి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్, కోఆర్డినేటర్ డాక్టర్ జె.లకన్‌సింగ్ కోరారు. కళాశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం సెల్ నంబర్ 7382929577లో సంప్రదించాలని సూచించారు.

కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ



ఖానాపురం : మండలంలోని రాగంపేట కోరెందుల కుంటలో ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు ఆశ కార్యకర్త తడుగుల సంధ్య శనివారం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కూలీల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు.

జన జాతర సభ విజయవంతం

నర్సంపేట : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జన జాతర భారీ బహిరంగ సభ విజయవంతమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు తెలిపారు. పట్టణంలో మీడియాతో శనివారం ఆయన మాట్లాడారు. సభను విజయవంతం చేయడంలో నియోజకవర్గ నాయకులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు హాజరైనట్టు చెప్పారు. పార్టీ, అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఐనవోలు : ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వెంకటాపూర్‌లో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వెంకటాపూర్‌కు చెందిన కాసుకొండ బాలరాజు కుమారుడు అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. కూతురు వైష్ణవికి చిన్నప్పటి నుంచి మానసిక స్థితి సరిగా లేదు. అలాగే రెండు నెలల క్రితం తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. ఇటీవల అతడి తండ్రికి పక్షవాతం వచ్చింది. అన్ని కష్టాలు వచ్చాయంటూ కొద్ది రోజులు వేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో బాధలు తట్టుకోలేకపోతున్నానంటూ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో గ్రామ శివారులోని జామాయిల్ తోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బంధువులు బాలరాజును ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గైకడి అనిల్‌కుమార్ తెలిపారు.

సస్పెన్షన్ ఎత్తివేత

గూడూరు : కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యల ఉల్లంఘనపై పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌పై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు పార్టీ డీఏసీ చైర్మన్, వ్యవసాయ శాఖా మంత్రి జి.చిన్నారెడ్డి ఈనెల 9వ తేదీన ఉత్తర్వులు జారీ చేసినట్లు సస్పెన్షన్‌కు గురైన నూనావత్ రమేష్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

చైతన్యంతో అగ్ని ప్రమాదాల నివారణ



సమావేశంలో మాట్లాడుతున్న సురేశ్‌కుమార్

వర్ధన్నపేట : ప్రజలు చైతన్యవంతులైతే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యమని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) సురేశ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఫైర్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన అగ్నిమాపక శాఖ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యవంతం చేసేలా అగ్నిమాపక శాఖ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలు అవగాహన పెంచుకుని ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో తగిన జాగ్రతలు తీసుకుని ఆస్తి, ప్రాణనష్ట నివారణకు పాటుపడాలని ఆకాంక్షించారు. అగ్నిమాపక శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉండి అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఫైర్ స్టేషన్ అధికారి భద్రయ్య మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20 వరకు కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజాచైతన్యం కీలకమని చెప్పారు. ఎండాకాలంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్ జి.ప్రభాకర్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేనేజ్‌మెంట్ స్కిల్‌తోనే ఉన్నతి

- బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : మేనేజ్‌మెంట్ స్కిల్ పెంచుకోవడం ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి చేరగలరని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. నర్సంపేట మండలంలోని లక్నేపల్లి గ్రామ శివారులోని కళాశాలలో శనివారం నిర్వహించిన మేనేజ్‌మెంట్ కళాశాల విద్యార్థుల సమ్మేళనం (సినోవం–2024) కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. మానవ జీవితంలో తల్లిని మించిన మేనేజర్ లేరని చెప్పారు. తల్లి నుంచే మొదట మేనేజ్‌మెంట్ స్కిల్స్‌ను నేర్చుకోవచ్చని తెలిపారు. దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్న ప్రస్తుత తరుణంలో మార్కెట్లో అనేక అవకాశాలున్నాయని చెప్పారు. వాటిని అందిపుచ్చుకోవడంలో సమ్మేళనాలు దోహద పడతాయని తెలిపారు. సమ్మేళనాల ద్వారా స్కిల్ సెట్ చేసుకోవడంపై అవగాహన వస్తుందన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధన దిశగా ప్రణాళికాయుతంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (బిమ్స్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్, బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సెక్రెటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్, అకడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, ఏఓ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలతో బాధిత మహిళలకు న్యాయం



మాట్లాడుతున్న శోభారాణి, సుధ

సంగెం : గృహహింస నిరోధక, తదితర చట్టాలతో బాధిత మహిళలకు న్యాయం లభిసుత్తుందని సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి తెలిపారు. మండలంలోని మొండ్రాయి, పల్లారుగూడ గ్రామాల్లో సుభాష్ చంద్రబోస్, సంధ్యారాణి వీఓ సఖి సెంటర్ అందిస్తున్న సేవలపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆమె మాట్లాడారు. పలువురు మహిళలు, బాలికలు వేధింపులకు, హింసకు గురౌతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. బాధిత మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సఖి కేంద్రాలను సంప్రదించి రక్షణ, న్యాయం పొందాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ఏర్పాటైన గృహహింస నిరోధక, ఇతర చట్టాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 181, 0879–3571832లకు ఫోన్ చేస్తే సాయం లభిస్తుందని తెలిపారు. సదస్సుల్లో సంస్థ కౌన్సిలర్ సుధ, సీసీ సురేశ్, వీఓఏలు ప్రేమలత, రజిత తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపెల్లి 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని నల్లబెల్లి 11 కేవీ ఫీడర్ పరిధిలో చెట్టు కొమ్మల కత్తిరింపు, లైన్ మరమ్మతుల నేపథ్యంలో నేడు (ఆదివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏడీఈ కె.రాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్లబెల్లి గ్రామంలోని ఇండ్ల, వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామని పేర్కొన్నారు. గ్రామస్తులు, రైతులు సహకరించాలని కోరారు.

బిల్లుల చెల్లింపును అడ్డుకోవడం సరికాదు

- ఎమ్మెల్యేలే బాధ్యత వహించాలి : పెద్ది



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

దుగ్గొండి : గతంలో అభివృద్ధి పనులు చేసిన బీఆర్‌ఎస్ కార్యకర్తల బిల్లులను కాంగ్రెస్ పాలకులు ఆపేస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. రూ.లక్ష బిల్లు ఆపితే కాంగ్రెస్ కార్యకర్తల రూ.కోటి బిల్లులు ఆపుతానని ఆయన హెచ్చరించారు. గిర్నిబావిలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఆగితే ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. తాను తెచ్చిన పథకాలు దొంగవని చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే ఫిర్యాదు చేయించారని, దొంగవి అయితే కేసు ఎందుకు నమోదు కాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు తమ కార్యకర్తలను ఇబ్బంది పెట్టకండి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులతో సఖ్యత లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ప్రజలు గమనించాలన్నారు. అన్నదాతలను కడుపులో పెట్టి కాపాడుకున్నానని, ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. సమావేశంలో జడ్పీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, నాయకులు పొన్నం మొగిలి, సుకినె రాజేశ్వర్‌రావు, శానబోయిన రాజ్‌కుమార్, జైపాల్‌రెడ్డి, రాంబాబు, రంగారావు, రాజు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా సీతారాంనాయక్‌ను గెలిపించాలి



ఇంటింటికీ కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : మహబూబాబాద్ ఎంపీగా ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్‌ను గెలిపించాలని బీజేపీ బూత్ కమిటీల అధ్యక్షులు ఠాకూర్ ప్రతీక్ష సింగ్, కుసుమ భవానీ శంకర్ ప్రజలను కోరారు. పట్టణంలోని 161, 157వ బూత్‌ల పరిధిలో శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీక్ష సింగ్, భవానీ శంకర్ మాట్లాడారు. బీజేపీ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని చెప్పారు. కమలం గుర్తుకు ఓటు వేసి సీతారాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, ఠాకూర్ రవీందర్‌సింగ్, నర్సంపేట ఉపాధ్యక్షుడు ఠాకూర్ శివంజన్‌సింగ్, నాయకులు వల్లాజీ నరేందర్, సతీశ్, సత్యం, చిలువేరు అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

నివాళి



రాయపర్తి : మండలంలోని పెర్కవేడుకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త గారె సాయిమల్లు (70) మృతి చెందగా ఆయన మృతదేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జయరాంతండా (ఎస్) దరియాతండాకు చెందిన సంతోశ్‌ను అతడి కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన క్రమంలో పరామర్శించారు.

ఆర్థికసాయం

రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన మచ్చ రాజు ఇటీవల మృతి చెందగా అతడితో కలిసి 1996–97 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన స్నేహితులు బాధిత కుటుంబానికి శనివారం రూ.40 వేల సాయం చేశారు. తొలుత రాజు చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రాజు స్నేహితులు వంగ అమరేందర్, అక్బర్, హుస్సేన్, ముద్రబోయిన సుధాకర్, సంతోశ్, గట్టుమల్లు, రాధాకృష్ణ, ఐత లచ్చయ్య, లేతాకుల శ్రీనివాస్‌రెడ్డి, సిరికొండ రాజిరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలన సామాజిక బాధ్యత



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏపీఎం ఈశ్వర్

చెన్నారావుపేట : ప్రజారోగ్యానికి చేటు కలిగించే ప్లాస్టిక్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా భావించాలని ఏపీఎం ఈశ్వర్ కోరారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమాఖ్య సహకారంతో ప్లాస్టిక్ నివారణ, నీటి పొదుపు ఆవశ్యకతపై మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సంఘాలతో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్ల వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. మనకు తెలియకుండానే ప్లాస్టిక్ జీర్ణకోశంలోకి చాలా సూక్ష్మరూపంలో వెళ్లి క్యాన్సర్‌కు దారి తీస్తుందని చెప్పారు. ప్లాస్టిక్ భూమిలో కలవడంతో వర్షపు నీరు భూమిలో ఇంకడం లేదన్నారు. భూసారం తగ్గి పంటల దిగుబడి మీద దుష్ప్రభావం పడుతోందని తెలిపారు. ఎండాకాలం నేపథ్యంలో నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ నివారణ, నీటి పొదుపుపై ప్రజలు అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీసీలు కట్టయ్య, శ్రీలత, మంజుల, సుజాత, మహిళా సంఘాల ప్రతినిధులు హంస స్వప్న, సుజాత, నాంపెల్లి శిరీష, అనిత, వీఓఏలు మంజుల, ఆమని, శరత్ బాబు, రమ, కోమల, జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే పేదల అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

నర్సంపేట రూరల్ : బీఆర్‌ఎస్ హయాంలోనే పేదలు అభివృద్ధి చెందారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ తెలిపారు. శనివారం నిర్వహించిన పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడచిన పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ పేదలను ఆదుకునేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈనెల 22న పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ బాధ్యులు కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, కొడారి రవి, మోటూరి రవి, కట్ల సుదర్శన్‌రెడ్డి, తాళ్లపెల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న, కడారి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల్ సెట్‌లో విద్యార్థుల ప్రతిభ



దుగ్గొండి : విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



నల్లబెల్లి : విద్యార్థులతో ఉపాధ్యాయులు

దుగ్గొండి : గురుకుల్ సెట్‌లో మండలంలోని తొగర్రాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ప్రతిభ చాటి తెలంగాణ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించారని ప్రధానోపాధ్యాయుడు పాలకుర్తి మల్లయ్య తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో శనివారం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. పాఠశాలలో 4వ తరగతి వరకు చదివిన విద్యార్థులు సహస్ర, ప్రమిత, సాత్విక, మానస్విత, వాగ్దేవి, రూపశ్రీ, నిఖిత, సంజన, వరుణ్ 5వ తరగతిలో ప్రవేశం పొందినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మశ్రీ, రమాదేవి, ఈదుల వీరస్వామి, నీరజ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి బోళ్ల తేజశ్రీ, రుద్రారపు రిష్విత్ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని హెచ్‌ఎం శారద, ఉపాధ్యాయురాలు జ్యోతి అభినందించారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని నంబర్ వన్ కాలనీకి చెందిన జంగిలి భవానీ–సుధాకర్ దంపతుల కుమార్తె శ్రీష్మ ప్రతిభ చాటి ఎంజేపీ గురుకుల పాఠశాలలో సీటు సాధించింది. శ్రీష్మ వరంగల్‌లోని వెస్లీ పబ్లిక్ స్కూల్‌లో 4వ తరగతి చదువు పూర్తి చేసింది. ఆమెను తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకం



సత్యనారాయణను సన్మానిస్తున్న గఫార్, ఉపాధ్యాయులు

నెక్కొండ : మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకమని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ గఫార్ తెలిపారు. మండలంలోని పనికర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బత్తుల సత్యనారాయణను ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభకు సుకన్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా గఫార్ హాజరై ప్రసంగించారు. ఉద్యోగులకు విరమణ తప్పదన్నారు. ఉద్యోగం చేసినంత కాలం మెరుగైన సమాజ నిర్మాణ లక్ష్యంతో ఉపాధ్యాయులు విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. సత్యనారాయణ దశాబ్దాల పాటు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలోతు ప్రతాప్‌సింగ్, కర్ర యాకూబ్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురిజాల శ్రీధర్‌రెడ్డి, రాపోలు యాకయ్య, తగెల్ల రవీంద్రనాథ్, నాయకులు భిక్షపతి, వినీత, విజయభాస్కర్, ఐలయ్య, యుగేంధర్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

ఖిలా వరంగల్ : బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన తీగల జీవన్‌గౌడ్‌ను వరంగల్ డెట్రన్స్ హైస్కూల్ 1983–84వ బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు శనివారం మోమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. తొలుత మర్యాదపూర్వకంగా కలిశారు. జీవన్‌గౌడ్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రమేష్, శ్యాంప్రసాద్, జగన్, రామ్‌ప్రసాద్, సురేష్ సింగ్, శ్రీనివాస్, భాస్కర్, కిషన్, సతీష్, సంజీవ్, వెంకట్, శ్రీధర్, దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్‌ను వినియోగించుకోవాలి



విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నల్లబెల్లి : అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతున్న ప్రీ స్కూల్‌ను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఝాన్సీరాణి కోరారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–3లో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఝాన్సీరాణి బాలలకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసి మాట్లాడారు. మూడు నుంచి ఆరేళ్ల వరకు వయస్సున్న బాలల కోసం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ నిర్వహిస్తోందని చెప్పారు. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, సేవలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పరికి సువర్ణ, ధనలక్ష్మి, సట్ల సునిత, భాగ్యలక్ష్మి, ఆయాలు మణెమ్మ, నిర్మల, జయమ్మ, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ స్కూళ్ల పేర్లతో మోసం

ఖిలా వరంగల్: ఇంటర్నేషనల్ స్కూళ్ల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ డిమాండ్ చేశారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో శనివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలు 2024–25వ విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని విమర్శించారు. కొన్ని స్కూళ్లలో ఇప్పుడే అడ్మిషన్లు పూర్తైనట్లు చెప్పడం బాధాకరమని వాపోయారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు కొంత తక్కువగా ఉన్నప్పటికీ మిగిలిన ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అక్రమ ఫీజుల వసూలు దందా కొనసాగుతోందని అన్నారు. కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూళ్ల పేర్లతో పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అలాంటి వాటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో మౌటం శివకుమార్, అభిరామ్, ప్రభాస్, సంతోష్, రాజు, ఖలీల్, నరేష్, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

'సీఎం వ్యాఖ్యలు సరికాదు'

గూడూరు : జిల్లా కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభలో పీఎం మోదీపై బోడీ, కేడీ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ జిల్లా నాయకుడు ఎం.సురేందర్, మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం వారు మాట్లాడారు. రాబోయే రోజుల్లో సీఎంకు గుణపాఠం తప్పదన్నారు. సమావేశంలో నాయకులు నాగరాజు, శ్రీశైలం, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

గూడూరు : కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందనే నిజాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మానుకోట జనజాతర బహిరంగ సభలో చెప్పడం ప్రజలు సంతోషించారని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మానుకోటలో జరిగిన జనజాతర సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క మాట నిలుపుకోలేదన్నారు. రెండు పార్టీలు తోడుదొంగల్లాగా కుమ్మక్కై దోచుకున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో మానుకోట ఎంపీగా బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్నయాదవ్, నాయకులు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మధుగౌడ్, శ్రీపాల్‌రెడ్డి, కొమ్ములు, యాకయ్య, కిషన్ నాయక్ పాల్గొన్నారు.